# పల్లెలనేం అభివృద్ధి చేస్తడు?

## ఢిల్లీలో తిరిగేటాయన

- ఢిల్లీలో తిరిగే నేత కావాలో స్థానిక నేత కావాలో ప్రజలే తేల్చుకోవాలి
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- పాలకవీడు మండలంలో విస్తృత ప్రచారం

పాలకవీడు నవంబర్ 27 : ఎన్నికలప్పుడైనా కనీసం నియోజకవర్గ ప్రజలను ఓటు అడగని ఉత్తమ్ గెలిస్తే అభివృద్ధి ఏం చేస్తాడని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో తిరిగే ఉత్తమ్ కావాలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తాను కావాలో నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం, మూసీఒడ్డు సింగారం, ఎల్లాపురం, పాలకవీడు, సజ్జాపురం, బెట్టెతండా, పాడ్యతండా, హన్మయ్యగూడెం, కోమటికుంట, చెర్వుతండా, బెట్టెగూడెం, నాగిరెడ్డి గూడెం, బొత్తలపాలెం, అలింగాపురం గ్రామాల్లో సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని అపర భగీరథుడని కొనియాడారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే భద్రాచలం వద్ద గోదావరి నది నుంచి పాలేరుకు, పాలేరు నుంచి పెద్దవూరకు గోదావరి నీరు మళ్లించి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సశ్యశ్యామలం చేయడానికి బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కరువు అనేది లేకుండా మూసీ నది నుంచి నేరుగా సాగర్ పంట కాల్వలకు నీరు మళ్లించే ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. రూ.179కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్ లిఫ్టు పనులు వేగంగా జరుగుతున్నాయని దీని ఏర్పాటుతో పాలకవీడు మండలం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. కృష్ణపట్టె బిడ్డగా ఈ ప్రాంత సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పోడు రైతుల కష్టాలు చూసి వారిని ఆదుకునేందుకు అసెంబ్లీలో పోడు భూముల సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలో పోడు రైతులకు పట్టాలు అందించామన్నారు. మళ్లీ అధికారంలోకొచ్చిన 4నెలల్లో పోడు రైతులందరికీ పట్టాలు అందించే బాధ్యత తనదేనని పేర్కొన్నారు. ఉత్తమ్ రైతుబంధు నిధులు ఆపిస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అన్ని పథకాలకు మంగళం పలుకుతారని విమర్శించారు. అభివృద్ధి తెలంగాణ కావల్నో అరాచక తెలంగాణ కావల్నో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికలో ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మూసీఒడ్డుసింగారం గ్రామ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి




గుడుగుంట్లపాలెం గ్రామంలో గ్రామస్తులను పలకరిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

### గులాబీమయంగా మారిన గ్రామాలు

మండలంలో శానంపూడి సైదిరెడ్డి ప్రచారానికి విశేష స్పందన లభించిది. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారుతులతో దీవించారు. బీఎస్పీకి పలువురు నాయకులు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు మలమంటి దర్గారావు, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవినాయక్, నియోజకవర్గ నాయకులు ధీరావత్ రవినాయక్, లచ్చిరెడ్డి, సర్పంచులు బోయబోయిన వెంకటరమణాభిక్షం, తీగల లక్ష్మీవెంకట్‌రెడ్డి , సరితాఇంద్రారెడ్డి, రామలక్ష్మమ్మాలక్ష్మీనారాయణ, బోగాల వీరారెడ్డి, కొత్తా లక్ష్మమ్మ, మాధవీసైదిరెడ్డి, ఎంపీటీసీ బండావత్ యశోదారామారావు, మైనార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్, యూత్ అధ్యక్షుడు చినవీరారెడ్డి, నాయకులు కోటిరెడ్డి, కోటయ్య, రమేశ్‌రెడ్డి, శంకర్‌నాయక్, అశోక్‌నాయక్, లక్ష్మారెడ్డి, సతీశ్, సైదులు, దాదేఖాన్, చందూనాయక్, వలీ, లక్ష్మీనారాయణ, భిక్షం, సైదయ్య, వెంకటేశ్వర్లు, మమత, అచ్చమ్మ పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఎవరూ చేయని అభివృద్ధి చేశాం

- నాలుగేండ్లలో రూ.4వేల కోట్ల పనులు జరిగాయి
- కాంగ్రెస్, బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్టే..
- బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నేరేడుచర్ల, నవంబర్ 27 : 'నిన్న, మొన్నటి వరకు వెనుకబాటుకు గురైన హుజూర్‌నగర్ నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయలు తెచ్చి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశా. దీనంతటిని గమనించిన నియోజకవర్గ ప్రజల విశ్వాసం, అభిమానం, ఆశీర్వాదం నాకున్నాయి. కనుక హుజూర్‌నగర్ నుంచి మరోసారి గెలవడం ఖాయం. నా గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదని, ఐయామ్ ఇన్ సేఫ్ జోన్' అని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్, బీజేపీకి ఒక్క చిన్న అవకాశం ఇచ్చినా తెలంగాణను భగవంతుడు కూడా కాపాడలేడన్నారు. ఈ నెల 30న పోలింగ్ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ప్రచారం చివరి దశకు చేరుకోనున్న నేపథ్యంలో నమస్తే తెలంగాణతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముచ్చటించారు.

### ప్రచారం ఎలా సాగింది?

ఎమ్మెల్యే సైదిరెడ్డి : గ్రామగ్రామాన ప్రచారం జోరుగా సాగింది. ఏ గ్రామానికెళ్లినా కుటుంబ సభ్యుడిలా ఆదరించి అక్కున చేర్చుకున్నారు. మహిళలైతే సొంత సోదరుడిలాగా మంగళ హారతులతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉత్సాహంగా ప్రచారంలో పాలుపంచుకున్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి గురించి వివరించా. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని చెప్పా. అందరి సహకారంతో ప్రతి గ్రామంలో ప్రచారం అనుకున్న దానికున్నా మంచిగా చేయగలిగా.

### ఇంటర్వ్యూ.. Interview

#### ఓటేసి గెలిపిస్తే ప్రజలకు ఇంకా ఏం చేస్తారు?

ఎమ్మెల్యే సైదిరెడ్డి : కాళేశ్వరం నీరు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సాగర్ ఎడమ కాల్వ భూములకు అందిస్తా. మూసీ నుంచి ఎడమ కాల్వకు నీటి తరలింపునకు కృషి. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు. అసైన్ భూములపై లబ్ధిదారులకు పట్టాలు. అటవీ భూములకు రక్షణ ఏర్పాటు చేసి ఉద్యానవనం పథకంతో రిజర్వ్ అడువులు అభివృద్ధి చేయడం. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ కల్పన, మహిళలకు స్వయం ఉపాధి కల్పన, సాధికారతకు కృషి. అన్ని మండలాలకు ఆర్టీసీ బస్సు సేవలను మెరుగుపర్చుట. ఫిషరీస్ హబ్‌గా పులిచింతల, పొనుగోడు, యాతవాకిళ్ల రిజర్వాయర్లు, చేప పిల్లల హెచరీస్ ఏర్పాటు ముదిరాజ్ సొసైటీతో చేప పిల్లల పెంపకం.

### నియోజకవర్గ అభివృద్ధి పనులు ఏమేమీ చేపట్టారు?

ఎమ్మెల్యే సైదిరెడ్డి : 2019లో నాపై నమ్మకంతో ఉప ఎన్నికలో గెలిపించిన ప్రజలకు నేను ఇచ్చిన మాట ప్రకారం పనులు చేయాలనుకున్నా. దానిలో భాగంగానే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసే ప్రయత్నం చేశా. గడిచిన నాలుగేండ్లలో రెండేండ్లు కొవిడ్ ఇబ్బందులకు గురి చేసింది. అయినా మొక్కవోని దీక్షతో కరోనా సమయంలో అందరికి అండగా ఉంటూ కావాల్సిన అన్ని వనరులను సమకూర్చా. మిగిలిన రెండేండ్లలో రూ.4వేల కోట్లతో అభివృద్ధి చేశా. గతంలో ఏ నాయకుడు చేయలేని పనులు చేయగలిగా.

### నియోజకవర్గ ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు?

ఎమ్మెల్యే సైదిరెడ్డి : నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి. ఎప్పుడో ఒకసారి టూరిస్ట్‌లా వచ్చి పోయే నాయకుడికి ఓటేస్తే మనకు మనం మోసం చేసుకున్న వాళ్లం అవుతాం. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పగలు, రాత్రి తేడా లేకుండా సమస్యలు పరిష్కారానికి కృషి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి. ప్రజల సమస్యల పరిష్కారానికి నా వంతు బాధ్యతగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా. ప్రజలంతా దీనిని గుర్తించి నాకు అండగా ఉంటారని ఆశిస్తున్నా. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి వారి ఉచ్చులో పడిపోతే మళ్లీ గతంలో మాదిరి సమస్యలన్ని అలాగే పేరుకపోతాయి.

# బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

నేరేడుచర్ల, నవంబర్ 27 : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ కోరారు. సోమవారం వారు మున్సిపాలిటీ పరిధిలోని 31వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ఎన్నికలో గెలిచిన నాలుగేండ్లలో రూ.4వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సైదిరెడ్డికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షహనాజ్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు కరీముల్లా, లింగయ్య, సైదులు, జానీ, అప్సర్, హుస్సేన్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : రాష్ట్రంలోని అన్ని వర్గాలకు తగిన న్యాయం జరుగాలంటే బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. సోమవారం వారు మండల కేంద్రంతో పాటు అప్పన్నపేట, కల్మల్‌చెర్వు, కీతవారిగూడెం, పొనుగోడు, రాయినిగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల జనుల సంతోషం బీఆర్ఎతోనే సాధ్యమన్నారు. కావున ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, అప్పన్నపేట ఎంపీటీసీ కడప ఇసాక్, యూత్ మండలాధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు, నాయకులు మామిడి ప్రసాద్, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. సోమవారం ఆమె మండలంలోని అవరేణికుంట తండాలో గ్రామ సర్పంచ్ విజనాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి రమావత్ రవీందర్‌నాయక్, గ్రామశాఖ అద్యక్షులు బి.బాలాజీ, ఉప సర్పంచ్ చిన్ననాయక్, భిక్షం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం, మగ్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డ, లక్కవరం, అమరవరం, గోపాలపురంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, సలీమారంజాన్, అన్నెం శిరీష, గుండెపంగు సౌజన్య, నరేశ్, ఎంపీటీసీ రాజారావు, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డ నర్సింహారావు, అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి , ఉదయ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, దొడ్డా నర్సింహారావు, నగేశ్ రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చయ్య, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు




నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 31 బూత్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గరిడేపల్లి : అప్పన్నపేటలో ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ నాయకులు